# జనపదం

J A N A P A D H A M

హైదరాబాద్ | శుక్రవారం 23 ఆగస్టు 2024

తెలుగు దినపత్రిక




## రిజర్వేషన్లు ఇవ్వండి

**సీఎంకు మందకృష్ణ వినతి..**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ మర్యాదపూర్వకంగా కలిశారు జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో ఆయనను కలిసి ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. భేటీలో మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, కవ్వంపల్లి సత్యనారాయణ, కాలె యాదయ్య, లక్ష్మీకాంతారావు, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, మాజీ ఎంపీ పసునూరి దయాకర్ తదితరులు ఉన్నారు.

-జనపదం, హైదరాబాద్

## ఒత్తిడితోనే ఒప్పుకున్నా..

- కేసీఆర్, హరీశ్ బలవంతపెట్టారు..
- వారి ఇష్టానుసారమే ఫైనల్ అప్రూవల్..
- ప్రతీ డిజైన్‌లో సీడీఓతో పాటు ఎల్ అండ్ టీ సంస్థ పాల్గొంది..
- కాళేశ్వరం కమిషన్ ముందు హాజరైన ఈఎన్సీ, మాజీ సీఈసీడీవో
- కాళేశ్వరం ప్రాజెక్టుపై రెండో రోజు విచారణ..

2





- సీఎం మళ్లీ ఢిల్లీ
- ఉత్తమ్, భట్టికీ పిలుపు
- హైకమాండ్ తో భేటీలు
- మంత్రివర్గ విస్తరణ ఎప్పుడు..?
- ఊరిస్తున్న పీసీసీ
- నామినేటెడ్ కోసం పడిగాపులు

సారు.. మళ్లెళ్లారు. ఈ సారైనా పని పూర్తి చేసుకొస్తారా...? లేదంటే ఢిల్లీ పెద్దలు చెప్పింది విని ఉట్టి చేతులతో ఊపుకుంటూ వస్తారా..? ఇప్పటికే మూడు సార్లు అటుపోవుడు., ఇటు రాకటతోనే సరిపోయింది. పోయినప్పుడల్లా ఇగో వచ్చే అనుమతులు.., అగో ఇచ్చే పదవులు... అన్నట్టుగా సాగుతూనే ఉంది తప్ప యవ్వారం తేలింది లేదు., అనుకున్నది అయ్యింది లేదు. ఊరించే ధోరణికి చరమగీతం పాడి, ఉవ్విళ్లూరుతున్న వారికి పదవులు కట్టబెట్టితే అదే పదివేలు అన్నట్టుగా ఉన్న పరిస్థితుల్లో ఈ సారైనా సీఎం సారు విక్టరీ సింబల్ తో దిగుతారో లేదో చూడాలి మరి. సీఎం హస్తినా వెళ్లడంతో ఇక్కడున్నోళ్ల ఆశావహుల పాణమంతా అగులుబుగులు అవుతుంటే., తెగని ముచ్చటగా ఉన్న పీసీసీ, నామినేటెడ్, మంత్రి వర్గ విస్తరణకు ఇగనన్నా మోక్షం దొరక్క పోతుందా అని గంపెడాశతో నిమ్మలం చేసుకుంటా సూడవట్టే.

# నాన్చుడా.. తేల్చుడా..?

**జనపదం, హైదరాబాద్ బ్యూరో:** నాన్చుడా.. తేల్చుడా.., పేనుడా.. తెగ్గొట్టుడా.. అనేది చూడాలి మరి. ఢిల్లీ పెద్దల నుంచి ముఖ్యమంత్రికి పిలుపొచ్చింది. రాత్రికి వెళ్లనున్నారు. ఈ సారి కచ్చితంగా పనులు ముగించుకుని వస్తారని ఆశపడుతున్నోళ్లు అనుకుంటుంటే, ఏఐసీసీలో ఏం తేలుస్తారోనని పార్టీ శ్రేణులు ఆత్రుతగా చూస్తున్నాయి. ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు పూర్తి కావచ్చింది., పదవుల పంపకానికి ముహూర్తం కుదరకపోవడంతో అంతా నిశ్శబ్దంగా చూస్తున్నారు. ముఖ్యమంత్రి ప్రసన్నంలో కాలం వెల్లదీస్తున్నవారు, హైకమాండ్ తో సాన్నిహిత్యం ఉన్నవారు., ఇలా ఎవరికి వారుగా గోతికాడి నక్కలా చూస్తున్నారు. దీనికి తోడు ఉత్తమ్, భట్టి, కోమటిరెడ్డి, ఇతర ప్రముఖులు కూడా వారివారి అనయాయులకు పదవులు కట్టబెట్టుకోవడానికి తీవ్ర ప్రయత్నాల్లో ఉన్నారు.

### సీఎం మళ్లీ ఢిల్లీకి..

సీఎం రేవంత్ రెడ్డికి గురువారం రాత్రికి ఢిల్లీకి రావాలని ఏఐసీసీ నుంచి పిలుపొచ్చింది. ఈ నెల 15వ తేదీన సీఎం హస్తినా వెళ్లిన విషయం తెలిసిందే. ఆ సమయంలో నామినేటెడ్, మంత్రి వర్గ విస్తరణ, పీసీసీపై ఎటూ తేల్చలేదని చెప్పడంతో నిరాశకు లోనైన రాష్ట్ర నాయకులు, ఇప్పుడు మళ్లీ రేవంత్ ఢిల్లీకి వెళ్లారని తెలియడంతో పర్యటనపై గంపెడాశతో ఉన్నారు. సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహ ప్రతిష్టాపనకు రాహుల్ ను ఆహ్వానించడంతో పాటు రుణమాఫీపై వరంగల్ డిక్లరేషన్ విజయోత్సవ సభకు కూడా సోనియా, రాహుల్ ను సాదరంగా పిలిచే అవకాశం ఉండడంతో పెద్దలిద్దరిని సీఎం ప్రత్యేకంగా కలుస్తారనేది ఇప్పటికే తేలిపోయింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో ......(తరువాయి 2లో)



## అప్పుడేం చేశావ్ కేటీఆర్..


- మంత్రిగా ఉన్నప్పుడు తప్పొప్పులు తెలియలేదా..?
- కబ్జాలపై అప్పుడే తేల్చాల్సింది..
- కేటీఆర్‌కు చురకలంటించిన ఎమ్మెల్సీ కోదండరాం
- బీఆర్ఎస్ తెలంగాణను సర్వనాశనం చేసిందని వ్యాఖ్య..
- స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్...
- 'నల్సర్'తో కలిసి న్యాయ పోరాటం చేస్తామని ప్రకటన..

3

## పేర్లు మార్చుడే

- రాహుల్ దగ్గర మార్కుల కోసమే విగ్రహం..
- స్థాయికి మించిన హామీలతో సీఎం ఆగమాగం..
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..
- చేవెళ్లలో మీడియాతో చిట్ చాట్

2



## గ్రూప్ 2 ఎగ్జామ్స్ షెడ్యూల్ రిలీజ్..

- డిసెంబర్ 15, 16 తేదీల్లో పరీక్షలు
- రెండు సెషన్లలో నిర్వహణ
- వెల్లడించిన టీజీపీఎస్సీ

2

## సంక్రాంతికి సన్నబియ్యం..

- జనవరి నుంచి రేషన్ దుకాణాల్లో పంపిణీ..
- తెలంగాణ అంతటా సబ్సిడీ ధరలకు గోధుమలు
- పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- పీడీఎస్ బియ్యం మళ్లింపుపై డీలర్లకు హెచ్చరిక
- రాష్ట్ర స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశం..

3





## బ్లిడ్జ్‌పై సిట్ వేద్దామా..?!

- తమ్ముడు చేయొచ్చు.. సెబీ చేయొద్దా..?
- సీఎంకు ఎంపీ రఘునందన్ ప్రశ్న
- సెబీని సుప్రీం తప్పుపట్టిందా..? సర్కార్ నిషేధించిందా..?
- రాహుల్ కు విదేశీ క్లబ్బులు, పబ్బులు కావాలి..
- పెళ్లి పేపర్ కథనాలు ఖండించడం లేదెందుకు?
- ప్రధాని కాలేక వ్యవస్థలను నాశనం చేయాలని చూస్తున్నారు..

3




## రాజీనామాకు రెడీ..

- దేవుళ్లను మోసం చేసిన రేవంత్
- మీ మంత్రుల లెక్కలేంది..?
- సీఎంపై మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్..
- లాగుల తొండల్ చొర్రగొట్టర్ : కేటీఆర్
- ఆ సన్నాసులను నమ్మకండి : సీఎం
- ధర్నాకు పిలుపునిచ్చిన బీఆర్ఎస్
- రాద్ధాంతమని కొట్టిపారేసిన కాంగ్రెస్

2

రుణమాఫీ రోజుకో మలుపు తిరుగుతూనే ఉంది. అన్యాయం జరిగిన కర్షకులకు అండగా బీఆర్ఎస్ గురువారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు, ధర్నాలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాన్ని ఎండగట్టాలని నాయకులు పిలుపునివ్వడంతో ఎక్కడికక్కడ గులాబీ శ్రేణులు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిపాయి. దేవుళ్లపై ఒట్టేసి మరీ మాటతప్పిన సీఎం చర్యలకు ప్రజలకు ఎలాంటి అరిష్టం కలగొద్దని మాజీ మంత్రి హరీశ్ రావు యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామిని మొక్కుకుని ప్రతి రైతుకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపేది లేదని ప్రతినబూనారు. మొత్తంగా ప్రతిపక్షపార్టీ చర్యకు అధికార పార్టీ కౌంటర్లతో రుణమాఫీ యుద్ధం రోజురోజుకు ముదురుతూనే ఉంది. -జనపదం, న్యూస్ నెట్ వర్క్

# రాజీనామాకు రెడీ..

**రుణంపై రణం**
- దేవుళ్లను మోసం చేసిన రేవంత్
- మీ మంత్రుల లెక్కలేంది..?
- సీఎంపై మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్..
- లాగుల తొండల్ చొర్రగొడ్తర్ : కేటీఆర్
- ఆ సన్నాసులను నమ్మకండి : సీఎం రేవంత్ రెడ్డి
- ధర్నాకు పిలుపునిచ్చిన బీఆర్ఎస్
- రాద్ధాంతమని కొట్టిపారేసిన కాంగ్రెస్

**జనపదం, న్యూస్ నెట్ వర్క్:** రుణమాఫీ చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. రుణమాఫీ పేరుతో రైతులనే కాదు.. దేవుళ్లను కూడా సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ పూర్తయిందని ముఖ్యమంత్రి చెప్పారని, మంత్రులేమో తలోమాటా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. గురువారం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామిని దర్శనం చేసుకున్న అనంతరం పార్టీ నాయకులతో కలిసి హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఇంకా 17 లక్షల మందికి మాఫీ చేయాల్సి ఉందని మంత్రి ఉత్తమ్ అన్నారన్నారు. రుణమాఫీ ఇంకా పూర్తికాలేదని మాఫీకి మరో రూ.12 వేల కోట్లు ఇంకా ఇవ్వాలని మంత్రి పొంగులేటి అంటున్నారని చెప్పారు. మరోమంత్రి తుమ్మల రాష్ట్రంలో 42 లక్షల మంది రైతులకు రూ.31 వేల కోట్లు రుణమాఫీ చేయాలని చెప్పారన్నారు. ఇప్పటివరకు 22 లక్షల మందికి రూ.17 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశామని, తుమ్మల లెక్కల ప్రకారం 42 లక్షల మంది రైతులకు 22 లక్షల మందికే మాఫీ అయినట్టన్నారు. ఆయన చెప్పినట్టుగా పరిశీలిస్తే ఇప్పటివరకు 45 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారని, ఇంకా 54 శాతం మంది రైతులకు మాఫీ డబ్బు బ్యాంకుల్లో జమచేయాలేదని హరీష్ వివరించారు. రాష్ట్ర మంత్రుల లెక్కల ప్రకారం రాజీనామా చేయాల్సింది ఎవరో సీఎం చెప్పాలన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డికి నీతి, నిజాయితీ ఉంటే తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ దేవుళ్లపై ఒట్లు పెట్టారో ఆ దేవుళ్ల వద్దకు వెళ్లి రేవంత్ రెడ్డి ప్రాయశ్చిత్తం చేసుకోవాలన్నారు. తాను తెలంగాణ కోసం మంత్రి పదవికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశాయని చెప్పారు. పాలకుడు పాపం చేస్తే ప్రజలకు అరిష్టం అని బ్రాహ్మణ ఉత్తములు చెప్పారని, అందుకే ప్రజలకు అరిష్టం కలుగకుండా పాపం చేసిన సీఎంను క్షమించాలని మొక్కుకున్నా. ప్రజలను రక్షించాలని యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామిని వేడుకున్నానని హరీష్ చెప్పారు. రైతులందరికి రుణమాఫీ, పంటల బోనస్ ఇచ్చేంత వరకూ పోరాడే శక్తిని ఇవ్వాలని వేడుకున్నట్టు చెప్పారు.

## లాగుల్లో తొండలెక్కిస్తరు

*-బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్*

రైతు రుణమాఫీ విషయంలో సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరోసారి సవాల్ విసిరారు. రేవంత్‌కు దమ్ముంటే ఎలాంటి సెక్యూరిటీ లేకుండా గ్రామాల్లోకి రావాలని పిలిచారు. రుణమాఫీ జరిగిందో.. లేదో .. గ్రామాల్లోకి వెళ్లి అడుగుదామన్నారు. రాష్ట్రంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రూ.2 లక్షలు రుణ మాఫీ చేయాలని



డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన భారీ ధర్నాలో భాగంగా చేవెళ్లలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ 'రైతు రుణమాఫీ చెయ్యకపోతే నీ లాగుల్లో తొండలు వదిలి రుణమాఫీ అయ్యేదాకా వదిలిపెట్టం' అని ఘాటైన వ్యాఖ్యలు చేశారు.

### భారత రైతు సమితి..

బీఆర్ఎస్ అంటే భారత రాష్ట్ర సమితి మాత్రమే కాదని.. భారత రైతు సమితి కూడా అని కేటీఆర్ పేర్కొన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను వెంటపడుతామన్నారు. రుణమాఫీ అని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నశించాలని, సీఎం డౌన్ డౌన్ అంటూ నినదించారు. మూడు రోజుల క్రితం నర్కోడా గ్రామానికి వెళ్లానని గ్రామం ఇప్పుడు కళ తప్పిందని అక్కడి ప్రజలు అన్నారని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

### సోనియాపై ఒట్టేసి..

డిసెంబర్ 9 అధికారంలోకి రాగానే రైతు రుణమాఫీ చేస్తానని సోనియా గాంధీ మీదా ఒట్టు వేసి చెప్పాడని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. రైతుల రుణమాఫీ కావాలంటే రూ.49 వేల కోట్లు ఖర్చు అవుతుందని బ్యాంకు అధికారులు చెప్పారని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో దేవుళ్ల మీద ఒట్టు పెట్టారని.. రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి మోసం చేశారని విమర్శించారు. దేవుళ్లు కూడా అడుగుతున్నారు.. రేవంత్ రెడ్డి ఎక్కడకి పోయాడని.. మమ్మల్ని మోసం చేశాడని' కేటీఆర్ తనదైన శైలిలో సీఎంపై విరుచుకుపడ్డారు. డబ్బులు లేక రైతు రుణమాఫీ విషయంలో కొర్రీలు పెట్టారని దుయ్యబట్టారు. రూ.31 వేల కోట్లు అవసరమని కేబినెట్‌లో పెట్టారని బడ్జెట్‌లో చూస్తే రూ.26 వేల కోట్లే పెట్టారని విమర్శించారు. ఇదే అంశంపై అసెంబ్లీలో తాము ప్రశ్నిస్తే మైకులు కట్ చేశారని కేటీఆర్ ఆరోపించారు.

### కేసు నమోదు..

బీఆర్ఎస్ నిరసన కార్యక్రమాలు, ధర్నాలో భాగంగా మాజీ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో యాదాద్రి లో లక్ష్మీనర్సింహ స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. కాగా, దేవాలయ మాడ వీధులలో ఆలయ సంప్రదాయాలకు విరుద్ధంగా రాజకీయ పరమైన ఉద్దేశంతో పూజలు నిర్వహించడం పై యాదగిరిగుట్ట దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భాస్కర్ రావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో మాజీ మంత్రి హరీష్ రావు, దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, యాదగిరిగుట్ట దేవస్థానం కు సంబంధించని ఒక పూజారి పై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

### చావు డబ్బులు కొడుతున్న రైతులు..

రైతు రుణమాఫీ కాలేదని రైతులందరూ ఇవాళ రేవంత్ రెడ్డి చావు డబ్బు కొడుతున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డిపల్లిలో రైతు రుణమాఫీ పూర్తిగా కాలేదన్నారు. కొండారెడ్డిపల్లి రైతుల దగ్గరకు పోదామని తాను సవాల్ చేస్తే తన సవాల్‌ను సీఎం రేవంత్ రెడ్డి స్వీకరించలేదని ఎద్దేవా చేశారు. కొండారెడ్డిపల్లిలో రైతు రుణమాఫీ జరిగిందని రైతులు చెబితే తాను వెంటనే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్నారు. రూ. 7,500 కోట్లు మాత్రమే రైతు రుణమాఫీ జరిగిందని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క బ్యాంకర్లతో అంటున్నారని ఎటువంటి ఆంక్షలు లేకుండా రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేయాల్సిందేనని కేటీఆర్ డిమాండ్ చేశారు.

### ఆ సన్నాసులను నమ్మకండి

*-సీఎం రేవంత్ రెడ్డి*

రూ.2 లక్షల రుణమాఫీకి కాంగ్రెస్ ప్రభుత్వం 100 శాతం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సన్నాసుల మాటలు నమ్ముకొని రైతులు ఆగం కావద్దని సూచించారు. హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి రైతుకి న్యాయం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. కొన్ని సాంకేతిక కారణాలతో కొందరికి మాత్రమే రుణాలు మాఫీ జరగలేదని, త్వరలోనే పూర్తిగా రుణాలు మాఫీ అవుతాయని పేర్కొన్నారు. ఏ ఒక్కరికి రుణం మాఫీ కాకపోయినా ఇక్కడ తాము ఉన్నామన్న విషయాన్ని మర్చిపోవద్దని కోరారు.

### కలెక్టర్ ఆఫీసుల్లో అధికారులు...

"ఏ రైతుకి రుణమాఫీ రాకపోయినా మేం ఉన్నాం. కలెక్టర్ ఆఫీసుల్లో కుర్చీ వేసి ఆఫీసర్లను కూర్చోబెట్టాం. రైతు విషయంలో కొందరు దొంగ దీక్షలు చేస్తున్నారు. రైతులకు రోడ్డెక్కాల్సిన బాధ ఏమొచ్చింది..? సన్నాసులను నమ్ముకొని ఆగం కావద్దు. రైతుల సమస్యలు విననప్పుడు ధర్నాలు చేయాలి. మీ సమస్యలు వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తొందరపడొద్దని కర్షక సోదరులను కోరుతున్నాం. రైతుల సమస్యను ప్రభుత్వం వింటుంది. పదేళ్లు దోచుకున్న వాళ్లను, ఆరునెలల కింద బొంద పెట్టిన వారిని మళ్ళీ గ్రామాల్లోకి ఎందుకు రానిస్తున్నారు. రుణమాఫీ హామీ అమలు చేయడంతో హరీశ్ తన పదవికి రాజీనామా చేయాల్సి వస్తుందని ఇవాళ కొత్త డ్రామా మొదలు పెట్టారు. డ్రామాలో భాగంగానే దేవాలయాల వద్ద నిరసనలు చేస్తున్నారు. బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు. వారిపట్ల ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలి. రుణమాఫీ చేయడంతో బీఆర్ఎస్ నేతలకు ఏం చేయాలో పాలుపోవట్లేదు. దీంతో అబద్ధాలకు తెరతీశారు. కేటీరామారావు రుణమాఫీ విషయంలో పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. వారు రూ.లక్ష రుణం మాఫీ చేయడానికే ఆపసోపాలు పడ్డారు. అప్పటికీ అందరికీ పూర్తి చేయలేదు. కానీ మేం ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణాలను మాఫీ చేశాం" అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# నాన్చుడా..తేల్చుడా..?

(మొదటిపేజీ తరువాయి) పదవుల కేటాయింపులపై సుదీర్ఘంగా చర్చించి ఓ కొలిక్కి తెచ్చి విజయగర్వంతో తిరిగొస్తారని రాష్ట్రంలోని నాయకులంతా చూస్తున్నారు.

### ఉత్తమ్, భట్టికీ పిలుపు..

సీఎం పర్యటనలో వెంట డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మున్షీ కూడా వెళ్లనున్నారు. రాష్ట్ర పరిస్థితులు, మంత్రి వర్గ పనులు తదితరాలపై మాట్లాడే అవకాశాలున్నాయి. అదే సమయంలో పదవులపై కూడా వేర్వేరుగానో, కలిసి కట్టుగానే మాట్లాడి ఓ కొలిక్కి తేవడానికే ఈ సారి వీళ్లని కూడా పిలుస్తున్నట్టు తెలుస్తోంది.

### హైకమాండ్ తో భేటీలు

సీఎం రేవంత్, డిప్యూటీసీఎం భట్టి, మంత్రి ఉత్తమ్, మున్షీ తదితరులతో హైకమాండ్ తో భేటీలు ఉండనున్నాయి. రుణమాఫీ, ప్రతిపక్షాల నిరసనలు, రైతులకు జరిగిన న్యాయాన్యాయాలు., రాజీవ్, తెలంగాణ తల్లి విగ్రహాల ఏర్పాటుపై రగడ...., వంటి సున్నిత అంశాలపై చర్చించే అవకాశాలున్నాయి. బీఆర్ఎస్ పార్టీ నుంచి రావాలనుకుంటున్న వారికి, ఇప్పటికే పార్టీలో చేరిన వారికి చేయాల్సిన న్యాయం, స్థానిక సమరంలో పార్టీ బలం పెంచడం వంటి వాటిపై పెద్దలంతా చర్చించేందుకు సిద్ధమైనట్టు తెలుస్తోంది.

### మంత్రివర్గ విస్తరణ ఎప్పుడు..?

రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ కొలువుదీరిన నుంచి పదవులు ఊరిస్తున్నాయి. 12 మందితో మంత్రి వర్గం కొలువుదీరిన తర్వాత విస్తరణ విషయం ఇంకా ఓ కొలిక్కి రావడం లేదు. మళ్లీ విస్తరణలో పదవి రాకపోతుందా అని ఎదురు చూస్తున్న వారంతా ఆవేదనతో ఉన్నారు. రేవంత్ ప్రభుత్వం ఎనిమిది నెలలుగా నెట్టుకొస్తున్నా, ఇంకా విస్తరణ జరగకపోవడంతో ఆశావహులు ఎదురు చూస్తూనే ఉన్నారు. ఇప్పటికైనా మంత్రి వర్గ విస్తరణ చేపట్టి పదవుల పంపకం ముగించకపోతారా అని ఎదురుచూస్తున్నారు.

### ఊరిస్తున్న పీసీసీ

సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతల స్వీకరణ అనంతరం నుంచి పీసీసీపై అనుభవశాలురంతా కన్నేసి చూస్తున్నారు. ఓ వైపు ముఖ్యమంత్రి స్వయంగా తన అనుచరుడికి పీఠం కట్టబెట్టాలని యత్నిస్తుండగా, మరోవైపు మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్, భట్టి, పొంగులేటి వంటి సీనియర్లంతా పీఠం దక్కించుకునేలా ప్లాన్లు చేస్తున్నారు. ఎవరికి వారుగా హైకమాండ్ తో టచ్ లో ఉంటూ పెద్దలను ప్రసన్నం చేసుకుంటూ పదవి చేజారకుండా జాగ్రత్తపడుతున్నారు. ఎప్పటికి ఏదో ఒక ఆటంకంతో వాయిదాపడుతూ వస్తున్న పీసీసీ ఇప్పటికైనా తేల్చే అవకాశం ఉంటుందని అంతా ఆత్రుతగా చూస్తున్నారు.

### నామినేటెడ్ కోసం పడిగాపులు

రాష్ట్రంలో కాంగ్రెస్ ఊపుమీదుంది. బీఆర్ఎస్ చతికిలపడడంతో పదవులే పరమావధిగా భావించిన వాళ్లంతా హస్తం కండువా కప్పుకుంటున్నారు. అందే సమయంలో కాంగ్రెస్ లో దశాబ్దాలుగా కొనసాగుతున్న వారు కూడా నామినేటెడ్ పదవుల కోసం కాచుక్కూర్చున్నారు. రేపు, మాపంటూ ఊరిస్తున్న నామినేటెడ్ కేటాయింపులే ఆశగా చూస్తుండగా, రేవంత్ పర్యటనతో మరింత ఉత్కంఠగా మారింది. పార్టీలో కొనసాగుతున్నందుకు ఓ పదవి దక్కితే అంతే చాలన్నట్టుగా పడిగాపులు పడుతు అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.

# తప్పకుండా పేర్లు మారుస్తాం..

- రాహుల్ దగ్గర మార్కుల కోసమే విగ్రహం..
- స్థాయికి మించిన హామీలతో సీఎం ఆగమాగం..
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..
- చేవెళ్లలో మీడియాతో చిట్ చాట్

**జనపదం, చేవెళ్ల:** రుణమాఫీలో ఈ రోజు బీఆర్ఎస్ వేసింది మొదటి అడుగు మాత్రమే అని, మాఫీ చేయకుండా లోకల్ బాడీ ఎన్నికలకు వెళ్లే ప్రసక్తి లేదని కేటీఆర్ తెలిపారు. ఈమేరకు గ్రామ స్థాయిలో పోరాటం చేయాలని నిర్ణయించుకున్నట్టు చెప్పారు. గురువారం ఆయన చేవెల్లలో ధర్నా లో పాల్గొన్న అనంతరం మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పరిస్థితి స్థానిక సంస్థల ఎన్నికలపై ముందు నుయ్యి వెనక గొయ్యిలా ఉందన్నారు. ఎక్కడెక్కడ కాంగ్రెస్ డిక్లరేషన్ చేసిందో... అక్కడే దీక్షలు చేయాలని సబితారెడ్డి సూచనలు చేశారని, కేసీఆర్ తో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఆరు గ్యారంటీల అమలు మీద పోరాటాలు చేయాలని నిర్ణయం తీసుకున్నామని, రుణమాఫీ ఉద్యమం తర్వాత మిగతా కార్యక్రమాల క్యాలెండర్ ప్రకటిస్తామన్నారు.

### స్థాయికి మించి హామీలతో..




సీఎం రేవంత్ రెడ్డి స్థాయికి మించిన హామీలతో ఆగమాగం అవుతున్నాడన్నారు. రైతు బంధు కూడా ఆంక్షలు పెడతారని, ఈ రోజు పోరాటం చేయకపోతే అది కూడా అమలు చేయరన్నారు. కేసీఆర్ ఇచ్చిన రైతు బంధు కేవలం ఒక్కసారి మాత్రమే ఇచ్చామని, రేపు ఎంపీటీసీలు కావాలనుకునే వారంతా రైతు రుణమాఫీ పై పోరాటం చేస్తారన్నారు.

### రాహుల్, రేవంత్ కు విభేదాలు..

అదానీ రూ.12,400 కోట్ల రూపాయలను తెలంగాణలో పెట్టుబడి పెడతారని రేవంత్ అన్నారని, అదానీ విషయంలో రాహుల్ గాంధీకి, రేవంత్ రెడ్డి కి విభేదాలున్నాయని కేటీఆర్ అన్నారు. అదానీ పై జేపీసీ వేయాలని తాము కోరుతున్నామన్నారు. సచివాలయం ఎదుట కేసీఆర్ విగ్రహం పెట్టాలని అనుకుంటున్నామని రేవంత్ చిల్లరగా మాట్లాడారని, నిజానికి రాహుల్ అయ్య విగ్రహం పెట్టి ఆయన దగ్గర మార్కులు కొట్టేయాలని రేవంత్ చూస్తున్నారన్నారు. రాజీవ్ గాంధీ తెలంగాణకు చేసిందేమో చెప్పాలన్నారు. గాంధీ విగ్రహం గాడ్సే పెడితే ఎంత దారిద్ర్యంగా ఉంటుందో.. తెలంగాణ తల్లి విగ్రహం రేవంత్ రెడ్డి పెడితే అలాగే ఉంటుందన్నారు. రాజీవ్ గాంధీ విమానాశ్రయం పేరు ఖచ్చితంగా మారుస్తామని, రాజీవ్ గాంధీ ఒక్కటే కాదు.. మిగతా అన్నింటి పేర్లపై పరిశీలిస్తామని కేటీఆర్ ప్రకటించారు. కేసీఆర్ గుర్తులు లేకుండా చేయాలంటే తెలంగాణ లేకుండా చేయాల్సిందే అన్నారు.

### స్థానికులకు ఎందుకివ్వలే..

అభిషేక్ సింఘ్వీ ది, ఎన్ ఎస్ యూఐ ప్రెసిడెంట్ ది ఏ రాష్ట్రమో అందరికి తెలుసన్నారు. రాజ్యసభ సభ్యుడిగా తెలంగాణలో ఒక్కరూ కూడా లేరా అని ప్రశ్నించారు. హనుమంత్ రావు లాంటి వాళ్లకు రాజ్యసభ సభ్యుడిగా ఎందుకు ఇవ్వలేదని, మాదిగ కమ్యూనిటీ నుంచి ఎందుకు ఇవ్వలేకపోయారని నిలదీశారు. ఇక, కిషన్ రెడ్డికి ఎమ్మెల్యే గా పోటీ చేసే దమ్ము లేదని, ఆయన గురించి మాట్లాడటం శుద్ధదండగా అన్నారు.

# ఇదేం పద్ధతి...?

- మైకుల ముందే మాటలా.. రేవంత్...?
- జర్నలిస్టులను చంపేస్తారా..?
- గుండాగిరి సరికాదు..
- దాడులు దేనికి సంకేతం..
- సీఎంను ప్రశ్నించిన కేటీఆర్, మేధావి వర్గం..



**జనపదం, హైదరాబాద్ బ్యూరో:** రైతు రుణమాఫీ అసలు వాస్తవాలను ప్రజలకు చూపించేందుకు సీఎం సొంతూరు కొండారెడ్డిపల్లికి వెళ్లిన మహిళా జర్నలిస్టులు సరిత, విజయారెడ్డిపై సీఎం అనుచరులు దాడి చేయడాన్ని మేధావులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇందిరమ్మ పాలనగా ఫోజులు కొట్టే కాంగ్రెస్ పాలనలో మహిళా జర్నలిస్టులకే రక్షణ లేకపోతే ఎలా ? రుణమాఫీ సరిగా జరిగి ఉంటే.. సీఎంకు అంత భయమెందుకు అని వారు ప్రశ్నిస్తున్నారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడి చేయడం హేయమైన చర్యఅని, వెంటనే కాంగ్రెస్ గుండాలపైన కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మహిళా జర్నలిస్టులపై జరిగిన దాడిపై వెంటనే మహిళా కమిషన్ కూడా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

### దాడి రాక్షస ప్రవృత్తికి నిదర్శనం..

రాజకీయ గుండాల ప్రతాపం జర్నలిస్టులపై చూపడం రాక్షస ప్రవృత్తి కి నిదర్శనం అని పలువురు నేతలు అన్నారు. ఇలాంటి దాడులను అడ్డుకోవాల్సిన అవసరం అందరికీ ఉందని, పునరావృతం కాకుండా దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. తెలంగాణ లో జర్నలిస్టులపై దాడులు కొత్తగా మొదలైనవి కాదని, గత, ప్రస్తుత ప్రభుత్వాలు, ప్రధాన పార్టీల నాయకులు చేయించినవే అని గుర్తు చేశారు. ఎవరు అధికారంలో ఉంటే ఆ పార్టీ వాళ్ళు జర్నలిస్టులను టార్గెట్ చేసి దాడులు చేయడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నట్లుందన్నారు. మహిళా జర్నలిస్టులపై దాడిఘటనపై నిష్పాక్షిక విచారణ చేసి బాధ్యులను కఠినంగా శిక్షించాలని పలువురు డిమాండ్ చేశారు. ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరించే క్రమంలో నిజానిజాలు తేల్చాల్సిన మీడియాపై ముష్కరులు దాడులు సరికాదన్నారు. సీఎం సొంత ఊరిలో ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరం అన్నారు. రేవంత్ పాలనలో జర్నలిస్టులకు కల్పిస్తున్న భద్రత ఇదేనా అని ప్రశ్నిస్తున్నారు. మైకుల ముందు ఊదరగొట్టడం కాదని, ప్రత్యక్షంలో ఆచరణలో పెట్టాలని పలువురు హితవు పలుకుతున్నారు. రేవంత్ ... ఇలాంటి వాటిని మొగ్గలోనే తుంచేయాలని, లేదంటే తప్పకుండా చెడుపేరును అంటించుకోవాల్సి ఉంటుందన్నారు.

# ఒత్తిడితోనే ఒప్పుకున్నా..

- కేసీఆర్, హరీశ్ బలవంతపెట్టారు..
- వారి ఇష్టానుసారమే ఫైనల్ అప్రూవల్..
- కాళేశ్వరం కమిషన్ ముందు హాజరైన ఈఎన్సీ, మాజీ సీఈసీడీవో
- కాళేశ్వరంపై రెండో రోజు విచారణ..

**జనపదం, హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతి డిజైన్ లో సీడీఓ తో పాటు ఎల్ అండ్ టీ సంస్థ పాల్గొందని, అప్పటి ప్రభుత్వ పెద్దల ఒత్తిడి వల్ల గుడ్డిగా సంతకాలు చేయాల్సి వచ్చిందని మాజీ సీఈ సీడీవో నరేందర్ రెడ్డి వాపోయారు. కాళేశ్వరం కమిషన్ రెండో రోజు విచారణకు మాజీ ఈఎన్సీ మురళీధర్ రావు తో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా డిజైన్స్ డ్రాయింగ్స్ అనుమతి విషయంలో నిబంధనలు ఎందుకు పాటించలేదని కమిషన్ నరేందర్ ను ప్రశ్నించగా ఆయన పై విధంగా బదులిచ్చారు. తనను ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన చర్చల్లో ఎక్కడికి పిలువలేదని, ఎక్కడా పాల్గొనలేదన్నారు. అలాగే డీపీఆర్ కి గ్రౌండ్లో నిర్మాణానికి తేడాలు కనిపిస్తున్నాయని అందులో నిజం ఎంతని కమిషన్ నరేందర్ రెడ్డిని ప్రశ్నించగా డిజైన్స్ అప్రూవల్ అంశంలో తమపై ఒత్తిడి ఉన్నదని, అందుకే హడావిడిగా అన్ని డిజైన్స్ పై అప్రూవల్ చేశామన్నారు. నిర్మాణం జరిగేటప్పుడు కన్ స్ట్రక్షన్ తప్పిదాలు జరిగాయి., ప్రభుత్వం ఒత్తిడి వల్ల అధికారుల నిర్లక్ష్యం వల్ల జరిగినట్లు తాను అనుకుంటున్నానని నరేందర్ రెడ్డి చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, ఉన్నతాధికారులు ఒత్తిడి చేయడం వల్ల డిజైన్స్ అప్రూవల్ సంతకాలు చేశానని చెప్పారు. కేవలం లొకేషన్స్ ఆధారంగా డిజైన్స్ – డ్రాయింగ్స్ ఏర్పాటు అయ్యాయని తెలిపారు. వర్షా కాలానికి ముందు పాటించాల్సిన నిబంధనలు గ్రౌండ్ లెవెల్ లో ఉన్న అధికారులు, కాంట్రాక్టు సంస్థ పాటించలేదని, పై అధికారులు, ప్రభుత్వం ఒత్తిడి మేరకే క్వాలిటీ కంట్రోల్ చెక్ చేయలేదన్నారు. బ్యారేజీల గేట్ల ఆపరేషన్ అధికారులు, కాంట్రాక్టు సంస్థ కూడా సరిగ్గా చేయలేదని, టీఎస్ ఈఆర్ఎల్ ఇచ్చిన మార్గదర్శకాలను కాంట్రాక్టు సంస్థ పాటించలేదని ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి కమిషన్ కు తెలిపారు. కాగా, పలు ప్రశ్నలకు నరేందర్ రెడ్డి సమాధానం చెప్పనట్టు తెలుస్తోంది. ఏదిఏమైనా కాళేశ్వరం ప్రాజెక్టు లోపాల అధ్యయనానికి ఏర్పాటైన కమిషన్ విచారణ వాడివేడిగానే సాగుతున్నది.

# మోదీ, షా హమ్ దో..హమారే దో..

- ఆదానీ కుంభకోణంపై సమాధానం ఇవ్వకుండా పారిపోయారు..
- జేపీసీపై బీఆర్ఎస్ ఎందుకు ప్రశ్నించడం లేదు..
- రాజీవ్ విగ్రహం ముట్టేదెవరో రావాలి...
- ఇపు చింతపండే..
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఈడీ కార్యాలయం ఎదుట నిరసన..




**జనపదం, హైదరాబాద్:** అదానీ కుంభకోణంపై చట్టసభల్లో సమాధానం ఇవ్వకుండా మోదీ పారిపోయారని, స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 2014 వరకు ప్రధానులు చేసిన అప్పు రూ.55వేల కోట్లు అయితే పదకొండేళ్లలో ప్రధాని మోదీ చేసిన అప్పు లక్షా 15వేల కోట్లని సీఎం రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. ఈడీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ దేశంలో సాగునీటి ప్రాజెక్టులు, బ్యాంకుల జాతీయీకరణ, పేదలకు భూములు పంచడం, సాంకేతిక విప్లవానికి నాంది పలకడం, స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లు తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రధానులదని, హమ్ దో.. హమారే దో అన్నట్లు మోదీ అమిత్ షా వ్యవహారం సాగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రపంచాన్ని దోచుకునేలా ఆ ఇద్దరి వ్యవహార శైలి ఉందని, దుష్టచతుష్టయం దేశాన్ని దోచుకుంటోందన్నారు. సెబీ చైర్ పర్సన్ తక్షణమే రాజీనామా చేయాలని, లేనిచో కేంద్రమే తొలగించి జరిగిన కుంభకోణంపై ఈడీ విచారణ చేపట్టాలన్నారు.

### పార్టీ పిలుపు మేరకే..

ఎంత గొప్ప స్థానంలో ఉన్నా పార్టీ పిలుపునిస్తే పాటించాల్సిందేనని, అందుకే తాను ముఖ్యమంత్రినైనా ఒక కార్యకర్తగా నిరసన కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చానన్నారు. దేశానికి బీజేపీ ముప్పుగా మారిందని, ముప్పును తొలగించాల్సిన బాధ్యత ప్రతీ కాంగ్రెస్ కార్యకర్తపై ఉందన్నారు.

### ఎందుకు ప్రశ్నించడం లేదు..

కుంభకోణంపై బీఆరెస్ నేతలు బీజేపీని ఎందుకు ప్రశ్నించడం లేదని సీఎం నిలదీశారు. వాళ్లు విలీనమైతరో మలినమైతరో తమకు సంబంధం లేదని, బీజేపీని కేసీఆర్ ఎందుకు ప్రశ్నించడంలేదని కడిగి పారేశారు. ట్విట్టర్ టిల్లు కేటీఆర్ ఈ దోపిడీ పై ఎందుకు మాట్లాడటంలేదన్నారు. దేశ సంపదను దోచుకుంటున్న బీజేపీకి బీఆరెస్ అనుకూలం అనడానికి ఇంతకన్నా నిదర్శనం ఏముంటుందన్నారు. జేపీసీపై బీఆర్ఎస్ విధానం స్పష్టం చేయాలన్నారు.

### ఎవడొస్తడో రావాలి..

రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని బీఆరెస్ నేతలు మాట్లాడుతున్నారని, తాత ముత్తాతలు దిగొచ్చినా రాజీవ్ విగ్రహాన్ని ఏం చేయలేరని, విగ్రహంపై చేయి వేస్తే వీపు చింతపండే అన్నారు. ఎవడు తొలగిస్తాడో రావాలి.. తారీఖు చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్ల తరువాత ఈ సన్నాసులకు తెలంగాణ తల్లి గుర్తొచ్చిందని, కనిపించే తెలంగాణ తల్లి సోనియమ్మే అన్నారు. ఆమె జన్మదినం డిసెంబర్ 9న సచివాలయం లోపల తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసి తెలంగాణ తల్లికి నిజమైన వారసులమని నిరూపించుకుంటామన్నారు.

### తప్పుడు ప్రచారం..

రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఆ సన్నాసులను నమ్ముకుని రైతులు రోడ్డెక్కొద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదే రైతుల కోసమని, మీ సమస్యలను పరిష్కారం చేస్తామన్నారు. పదేళ్లు దోచుకు తిన్న దోపిడీ దొంగలను నమ్మొద్దని, పదేళ్లలో వాళ్లు ఇచ్చిందెంత.., పది నెలల్లో తామిచ్చిందెంతో చర్చకు సిద్ధమన్నారు. రాజీనామా చేయాల్సి వస్తుందనే హరీష్ డ్రామాలు చేస్తున్నారని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు 39లో 9 కూడా మిగలవని సీఎం జోస్యం చెప్పారు.

# గ్రూప్ 2 ఎగ్జామ్స్ షెడ్యూల్ రిలీజ్..

- డిసెంబర్ 15, 16 తేదీల్లో పరీక్షలు
- రెండు సెషన్లలో నిర్వహణ



**జనపదం, హైదరాబాద్:** తెలంగాణలోని గ్రూప్ 2 పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్‌ను టీజీపీఎస్సీ గురువారం విడుదల చేసింది. డిసెంబర్ 15, 16వ తేదీల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో ఈ పరీక్షలు జరగనున్నాయి. పేపర్ 1( జనరల్ స్టడీస్ & జనరల్ ఎబిలిటీస్) పరీక్షను డిసెంబర్ 15వ తేదీ మొదటి సెషన్‌లో, పేపర్ 2 ( హిస్టరీ, పాలిటీ, సొసైటీ) పరీక్షను రెండో సెషన్‌లో నిర్వహించనున్నారు. పేపర్ 3 (ఎకానమీ అండ్ డెవలప్‌మెంట్) పరీక్షను 16వ తేదీ మొదటి సెషన్‌లో, పేపర్ 4 ( తెలంగాణ ఉద్యమం మరియు రాష్ట్ర అవతరణ) రెండో సెషన్‌లో నిర్వహించనున్నారు. మొదటి సెషన్ ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, రెండో సెషన్‌లో మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నారు. నిజానికి ఆగస్టు 7, 8వ తేదీల్లోనే గ్రూప్ 2 పరీక్షలు జరగాల్సి ఉంది. కానీ డీఎస్సీ, గ్రూప్ 2 పరీక్షల మధ్య వారం రోజుల వ్యవధి మాత్రమే ఉండటంతో నిరుద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. దీంతో వారి డిమాండ్‌కు తలొగ్గిన రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేసింది. తాజాగా ఇప్పుడు పరీక్ష షెడ్యూల్‌ను టీజీపీఎస్సీ ప్రకటించింది. మొత్తం 783 పోస్టుల భర్తీకి గ్రూప్2 పరీక్ష జరగనుంది.



# వ్యవసాయ రంగానికి ఇక్రిశాట్ సహకారం ..

- అధిక దిగుబడినిచ్చే కొత్త వంగడాలపై పరిశోధనలు ముమ్మరం చేయాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ జాక్వెలిన్ హ్యూతో భేటీ

**జనపదం, హైదరాబాద్ :** రాష్ట్రంలో వివిధ రకాల పంటలకు సంబంధించి అధిక దిగుబడినిచ్చే కొత్త వంగడాలపై పరిశోధనలను ముమ్మరం చేయాలని ప్రతిష్టాత్మక ఇక్రిశాట్ సంస్థకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. 1972లో హైదరాబాద్ కేంద్రంగా ఏర్పడిన ఇక్రిశాట్ (ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫర్ ది సెమీ-ఎరిడ్ ట్రాపిక్స్) కొత్త వంగడాల పరిశోధనల్లో ప్రపంచానికే మార్గదర్శక సంస్థగా కొనసాగుతోంది. ఇక్రిశాట్ కొలువైన తెలంగాణలోనూ ఆ సంస్థ సేవలను విస్తృతం చేయడం ద్వారా రాష్ట్ర వ్యవసాయ రంగానికి మరింత మేలు జరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అంతర్జాతీయ పంటల పరిశోధన సంస్థ ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జాక్వెలిన్ హ్యూ గురువారం బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణలో వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందేలా పరిశోధనలు సాగాలన్నారు. రాష్ట్ర వ్యవసాయ రంగం అభివృద్ధి, కొత్త వంగడాలపై పరిశోధనలు తదితర సమాలోచనల నేపథ్యంలో ఇక్రిసాట్ సంస్థను సందర్శించాల్సిందిగా డైరెక్టర్ జనరల్ జాక్వెలిన్ హ్యూ ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. అందుకు అంగీకరించిన సీఎం త్వరలోనే ఇక్రిశాట్ క్యాంపస్ ను సందర్శిస్తానని తెలిపారు. భేటీలో పలువురు ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ కవితకు మరోసారి అస్వస్థత..

- గైనిక్, వైరల్ ఫీవర్ తో ఇబ్బందులు
- ఎయిమ్స్ ఆస్పత్రిలో వైద్య చికిత్సలు

**జనపదం, న్యూ ఢిల్లీ :** మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట కవిత తీవ్ర అస్వస్థతకు గురైయ్యారు. తీవ్రమైన జ్వరం, నీరసంతో బాధపడుతూ కళ్లు తిరిగి పడిపోయారని, గమనించి తీహార్ జైలు అధికారులు వెంటనే ఆమెను ఎయిమ్స్ ఆస్పత్రిలో చికిత్సకు తరలించారు. పరీక్షించిన వైద్యులు కవిత వైరల్ ఫీవర్ తో పాటు గైనిక్ సమస్యలతో బాధపడుతున్నట్లు వైద్యులు తెలిపారు. కాగా, ప్రస్తుతం కవిత ఎయిమ్స్ ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నారు. కోలుకున్న తర్వాత మళ్లీ ఆమెను తీహార్ జైలుకు తరలించనున్నామని జైలు అధికారులు తెలిపారు. గతంలో కూడా కవిత తీవ్ర అస్వస్థకు గురైన విషయం తెలిసిందే. దీంతో అప్పుడు కూడా ఆమెను జైలు అధికారులు ఢిల్లీలోని దీన్ దయాల్ ఆస్పత్రికి తరలించగా.. అక్కడ చికిత్స తీసుకున్న కవిత కొన్ని రోజులు కోలుకున్నారు. కానీ, తాజాగా మరో మారు ఆమె తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో కవిత కుటుంబ సభ్యులతో పాటు ఆమె అభిమానులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. మరోవైపు కవిత అనారోగ్యం కారణంగా.. ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో కవిత బెయిల్‌పై సీబీఐ కౌంటర్ దాఖలు చేసినా.. ఈడీ చేయలేదు. దీంతో కౌంటర్ దాఖలు చేసేందుకు తమకు సమయం ఇవ్వాలని వారు ధర్మాసనాన్ని కోరగా ఈడీ అభ్యర్థనపై కౌంటర్ దాఖలు చేసేందుకు సుప్రీంకోర్టు సమయం ఇచ్చింది. గురువారంలోగా కౌంటర్ దాఖలు చేయాలని ఈడీని ఆదేశించింది. అంతేకాకుండా శుక్రవారం లోగా కవిత తరపున న్యాయవాది రిజాయిండర్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఇక వచ్చే మంగళవారానికి ఆగస్ట్ 27 కు సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణ వాయిదా వేసింది.



# సీఎంను కలిసిన జిలాలెం

సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని యునిసెఫ్ ఫీల్డ్ ఆఫీస్ చీఫ్ డాక్టర్ జిలాలెం బీ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వారు చర్చించారు.

**-జనపదం, హైదరాబాద్**

# సంక్రాంతికి సన్నబియ్యం..

- జనవరి నుంచి రేషన్ దుకాణాల్లో పంపిణీ..
- తెలంగాణ అంతటా సబ్సిడీ ధరలకు గోధుమలు
- పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- పీడీఎస్ బియ్యం మళ్లింపుపై డీలర్లకు హెచ్చరిక
- రాష్ట్ర స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశం..


(ఫైల్)

**జనపదం, హైదరాబాద్ :** తెలంగాణ వ్యాప్తంగా రేషన్ కార్డుదారులందరికీ జనవరి నుంచి సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ సచివాలయంలో జరిగిన రాష్ట్ర స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్నికల వాగ్దానంలో ఈ పథకం అత్యంత కీలకమని ఉద్ఘాటించారు. సమావేశంలో పౌర సరఫరాల శాఖకు సంబంధించిన అంశాలపై ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షించారు. నాణ్యమైన బియ్యాన్ని వినియోగదారులకు అందించడం ప్రాధాన్యతను వివరించారు. అవసరమైన చోట సబ్సిడీ ధరలకు గోధుమలను సరఫరా చేయాలని కూడా అధికారులను ఆదేశించారు.

**పక్కదారి పట్టకుండా..**

ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యం పక్కదారి పట్టకుండా రేషన్ డీలర్లను మంత్రి హెచ్చరించారు. డీలర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి వారికి ప్రోత్సాహకాలు అందజేస్తుందని హామీ ఇచ్చారు. పీడీఎస్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే సహించేది లేదని, డీలర్‌షిప్‌ను రద్దు చేయడమే కాకుండా జరిమానా కూడా విధిస్తామని హెచ్చరించారు. బియ్యం అక్రమ వ్యాపారం జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కాగా, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మధ్యాహ్న భోజన పథకం కింద సరఫరా అవుతున్న బియ్యం నాణ్యత లోపించాయని, సరిపడా బియ్యం అందడం లేదని ఆందోళన వ్యక్తం చేయగా ఉత్తమ్ కుమార్ స్పందిస్తూ సమస్య పరిష్కరించి పాఠశాలలు, హాస్టళ్లకు సరఫరా చేస్తున్న బియ్యం నాణ్యతలో గణనీయమైన మెరుగుదల ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న బియ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్రంలో అంత్యోదయ కార్డుల సంఖ్యను పెంచే అవకాశాలను పరిశీలించాలని అధికారులను కోరారు.

**విస్తృత ప్రచారం..**

మహాలక్ష్మి పథకానికి సంబంధించి రూ.500కే గ్యాస్ సిలిండర్లు అందజేసేందుకు పౌర సరఫరాల శాఖకు విస్తృత ప్రచారం కల్పించాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. లబ్ధిదారులందరికీ మెసేజ్‌లు పంపి బెలూన్లు, ఇతర ప్రచార సామగ్రిని వినియోగించి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. చౌక ధరల దుకాణాల్లో 1,629 ఖాళీలు ఉన్నాయని మంత్రి ఆరా తీసి, వెంటనే భర్తీ చేయాలని అధికారులను కోరారు. కాగా, పలు సమస్యలపై 10 రోజుల్లో సమగ్ర నివేదిక అందజేస్తామని పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ మంత్రికి హామీ ఇచ్చారు.



# అప్పుడేం చేశావ్ కేటీఆర్..

- మంత్రిగా ఉన్నప్పుడు తప్పొప్పులు తెలియలేదా..?
- కబ్జాలపై అప్పుడే తేల్చాల్సింది..
- కేటీఆర్ కు చురకలంటించిన ఎమ్మెల్సీ కోదండరాం
- బీఆర్ఎస్ తెలంగాణను సర్వనాశనం చేసిందని వ్యాఖ్య..
- స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్...
- 'నల్సర్'తో కలిసి న్యాయపోరాటం చేస్తామని ప్రకటన..

**జనపదం, హైదరాబాద్ బ్యూరో :** కేటీఆర్ ఇప్పుడు అది తప్పు, ఇది తప్పు అని చెబుతున్నాడు., 10 ఏండ్లు మున్సిపల్ శాఖ మంత్రిగా ఉండి ఏం చేశాడని ఎమ్మెల్సీ కోదండరాం ప్రశ్నించారు. ఈ మేరకు గురువారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉండి కేటీఆర్ లీజుకు తీసుకున్నప్పుడు ఆ ఫాం హౌస్ కరెక్ట్ గా ఉందా లేదా అని చూస్కోవాలి కదా అన్నారు. ఇప్పుడు నీతిసూత్రాలు చెప్పడం విడ్డూరంగా ఉందని, ప్రజలెవరు వినే పరిస్థితులు లేవన్నారు. తెలంగాణను సర్వ నాశనం చేసింది ముమ్మాటికే బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుపై తనకు వ్యతిరేకం లేదని, ఎలాగూ తెలంగాణ తల్లి విగ్రహం కూడా పెడుతామని ప్రభుత్వం చెప్పడం సంతోషంగా ఉందన్నారు.

**బీసీలకు రిజర్వేషన్ కల్పించాలి..**

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని, అవసరమైతే నల్సార్ యూనివర్సిటీ సహకారంతో న్యాయపరంగా పోరాటం చేస్తమన్నారు. ఎట్టిపరిస్థితుల్లో బీసీల వాటా బీసీలకు దక్కాల్సిందే అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి లేకుండా పోయిందన్నారు. ఎమ్మెల్సీగా ఇప్పుడు ఆ బాధ్యత తాను తీసుకుంటానని, అన్ని సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కోదండరాం అన్నారు. మంత్రి పదవి ఇవ్వడం ఇవ్వకపోవడం పార్టీ పెద్దల ఇష్టమని ప్రభుత్వంలో తన వంతు పాత్ర పోషిస్తానన్నారు.

**రైతులకు లబ్ధి పెరగాలి..**

మిగతా రాష్ట్రాల్లో రైతులకు బ్యాంకుల ద్వారా 80 శాతం లబ్ధి చేకూరుతున్నదని, మన రాష్ట్రంలో సుమారు 25 శాతం మాత్రమే ప్రయోజనాలు పొందుతున్నారన్నారు. అదనంగా రైతులకు రుణాలు ఇవ్వగలితే రైతులు బాగుపడతారన్నారు. రుణమాఫీలో చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని, ఈ విషయంపై మంత్రులు దృష్టి కి తీసుకెళ్లానని, అర్హులైన రైతులందరికీ రుణ మాఫీ చేస్తామని మంత్రులు హామీ ఇచ్చారన్నారు. అప్పుల తెలంగాణలో రుణమాఫీ చేయడం గొప్ప విషయమని, ఆ విషయంలో ప్రభుత్వాన్ని అభినందిస్తున్నట్టు చెప్పారు. బీఆర్ఎస్ కావాలనే రైతులను రెచ్చగొడుతోందని ఎమ్మెల్సీ వివరించారు.

# బ్లిడ్జ్ పై సిట్ వేద్దామా..?!



- తమ్ముడు చేయొచ్చు.. సెబీ చేయొద్దా..?
- సీఎంకు ఎంపీ రఘునందన్ సూటి ప్రశ్న
- సెబీని సుప్రీం తప్పుపట్టిందా..? సర్కార్ నిషేధించిందా..?
- రాహుల్ కు విదేశీ క్లబ్బులు, పబ్బులు కావాలి..
- పెళ్లి పేపర్ కథనాలు ఖండించడం లేదెందుకు?
- ప్రధాని కాలేక వ్యవస్థలను నాశనం చేయాలని చూస్తున్నారు..

**జనపదం, బ్యూరో :** "నీ తమ్ముడు దందా చేసుకుంటే లేని తప్పు, సెబీ చైర్మన్ షేర్లు కొంటే వచ్చిందా.." అని ఎంపీ రఘునందన్ రావు సీఎం రేవంత్ ను ప్రశ్నించారు. సెబీని సుప్రీం కోర్టు తప్పుపట్టిందా..? భారత ప్రభుత్వం నిషేధించిందా.. ముఖ్యమంత్రి చెప్పాలన్నారు. ఈ మేరకు గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీని ఏకిపారేశారు. రాహుల్ గాంధీకి కేవలం హిండెన్ బర్గ్ లో వచ్చిన వార్తలపై మాత్రమే నమ్మకం కుదురుతుందని, సెబీ, సుప్రీంకోర్టు, ప్రజాస్వామ్యం వంటివి నచ్చవని, ఆయనకు వాటిపై నమ్మకం లేదన్నారు. విదేశీ శక్తులతో చేతులు కలిపి రాహుల్ ప్రధానమంత్రి అవుతారని కలలు కన్నారని, కాకపోయే సరికి వ్యవస్థలను అప్రతిష్ట పాలు చేయాలని చూస్తున్నారన్నారు.

**'బ్లిట్జ్'పై సిట్ వేద్దామా.. రేవంత్ రెడ్డి..**

రాహుల్ గాంధీకి హిండెన్ బర్గ్ రాసిందే నమ్మకమైతే, బ్లిట్జ్ పైన ఎందుకు నమ్మకం లేదన్నారు. బ్లిట్జ్ పేపర్ లో రాహుల్ గాంధీకి వివాహం అయ్యింది, పిల్లలు కూడా ఉన్నారని రాశారని ఎంపీ గుర్తు చేశారు. నిజంగా బ్లిట్జ్ పేపర్ రాసింది తప్పే అయితే నోటీసులు ఎందుకు ఇవ్వడం లేదన్నారు. నోటీసులు ఇవ్వకపోతే బ్లిట్జ్ పత్రికలో ప్రచురించిన ఫొటోలోని వ్యక్తి సతీమణి అని ఒప్పుకోవాలన్నారు. బ్లిట్జ్ పేపర్ పై సిట్ వేయడానికి సిద్ధమా.. రేవంత్ అని ఎంపీ రఘునందన్ ప్రశ్నించారు. బ్లిట్జ్ పేపర్ ఇస్తా.. రేపు ఉదయం ఏడు గంటలకు ఢిల్లీ వెళ్లి రాహుల్ గాంధీని కలిసి చూపాలన్నారు. కాబోయే ప్రధాని అని చెప్పుకుంటున్న రాహుల్ గాంధీ విదేశాల్లో పబ్, క్లబ్ ల్లో అమ్మాయిలతో తిరగడమేంటని ఎంపీ ప్రశ్నించారు.

**బ్రోకర్ రాతలకు అంత రియాక్టా..**

బ్రోకర్ రాసిన రెండు లైన్లను పట్టుకొని దేశ ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేస్తున్నారని ఎంపీ ధ్వజమెత్తారు. రిజిస్టర్ కంపెనీలు పెట్టుకొని వ్యాపారం చేసుకోవాలని, అక్రమ దందాలు కాదని సూచించారు. సీఎం తమ్ముడు దందా చేస్తే తప్పులేదుగానీ సెబి చైర్మన్ షేర్లు కొంటే తప్పొచ్చిందా అని నిలదీశారు. హిండెన్ బర్గ్ కి సెబి నోటీసులు ఇచ్చిందని, ఏదో రాతలను పట్టుకుని భారత వాణిజ్య వ్యాపారాలను కాంగ్రెస్ దెబ్బతీయాలి చూస్తోందని మండిపడ్డారు. ఒక్క ఎంపీ కూడా లేని భారత రాష్ట్ర సమితి జేపీసీపైన ఏం సమాధానం చెబుతుందని రేవంత్ ను ప్రశ్నించారు.

**నోటీసులు ఎందుకిచ్చినట్టు..**

జన్వాడ ఫామ్ హౌస్ తనది కాదని కేటీఆర్ చెబుతున్నాడని, అలాంటప్పుడు డ్రోన్ కెమెరా ఎగరవేసినందుకు రేవంత్ రెడ్డికి నోటీసులు ఎందుకు పంపించాడన్నారు. ఏదిపడితే అది మాట్లాడితే కుదరదన్నారు. ఇక హరీష్ రావుకు పదవి పోతేనే దేవుడు గుర్తుకు వస్తాడా.. అని ప్రశ్నించారు. నిజంగా భక్తి ఉంటే బండి సంజయ్ యాదగిరి గుట్ట నరసింహ స్వామి మీద ప్రమాణం చేద్దాం రా... అన్నప్పుడు హరీష్ రావు దుప్పటి కప్పుకుని ఎందుకు పడుకున్నాడని ఎంపీ నిలదీశారు.

# జర్నలిస్టులపై దాడులు ఆందోళనకరం..



**ఖండించిన మాజీ మంత్రి హరీష్ రావు**

జనపదం, హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డిపల్లిలో ఇద్దరు మహిళా జర్నలిస్టులపై రేవంత్ అనుచరులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని, ఇలాంటి దాడులు ఆందోళన కరమని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా అని, ప్రజా సమస్యల పట్ల ప్రశ్నించే గళాలను రేవంత్ సర్కారు అణిచివేసే ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు. విధి నిర్వహణలో భాగంగా అక్కడికి వచ్చిన జర్నలిస్టులు సరిత, విజయ రెడ్డి లకు చెందిన కెమెరాలు గుంజుకొని, భౌతిక దాడికి పాల్పడటం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని, ప్రశ్నించే హక్కులను కాలరాస్తున్నారనన్నారు. ప్రజా పాలన పేరుతో రాష్ట్రంలో నిరంకుశత్వం రాజ్యమేలుతున్నదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి సమాజ హితాన్ని కాంక్షించే జర్నలిస్టుల పట్ల దాడులు పెరిగిపోతుండటం ఆందోళనకరమన్నారు. జర్నలిస్టుల దాడుల పట్ల ప్రజాస్వామికవాదులు స్పందించాలని, జర్నలిస్టులు సరిత, విజయ రెడ్డిలతో ఫోన్ లో మాట్లాడిన మాజీ మంత్రి హరీష్ రావు వారి యోగక్షేమాలు, దాడి జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.



# రుణ మాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- అర్హులైన వారందరికీ లోన్లు రుణమాఫీ చేయాలి
- మాజీ మంత్రి హరీష్ రావు..
- ఆలేరులో రైతు ధర్నా

**స్పాట్ వాయిస్, ఆలేరు :** రుణ మాఫీపై సర్కారు శ్వేతపత్రం విడుదల చేయాలని, అర్హులైన వారందరికీ రూ. 2 లక్ష రుణ మాఫీ చేయాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. గురువారం ఆలేరులో ని ర్వహించిన రైతు ధర్నాలో పాల్గొని హరీష్ రావు మాట్లాడుతూ రైతులందరికీ ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ అని హామీ ఇచ్చిన కాంగ్రెస్ అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. అప్పుడు అందరికీ అని, ఇప్పుడు రేవంత్ రెడ్డి ఇప్పుడు కొందరికే అంటుండడం దారుణమన్నారు. గ్యారెంటీల పేరు చెప్పి అసెంబ్లీ ఎన్నికల ముందు నమ్మించి మోసం చేశారన్నారు. ఎంపీ ఎన్నికల సమయంలో దేవుళ్ల మీద ఒట్టు వేసిన హామీలు నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. ఏ ఒక్క ఊరిలోనూ వందశాతం రుణమాఫీ కాలేదని, ప్రస్తుతం అక్కడక్కడ మంత్రులను అడ్డుకునే పరిస్థితి వచ్చిందన్నారు. రైతుల కోసం అసెంబ్లీ లో కొట్లాడినమని, బయట కొట్లాడుతున్నామని చెప్పారు. బీఆర్ ఎస్ హయాంలో 11 విడతల్లో రూ.72 వేల కోట్ల రుణమాఫీ చేశాన్నారు. రైతు బాగుంటే రాజ్యం బాగుంటదని ఆలోచన చేసిన కేసీఆర్ అన్నదాతల సంక్షేమానికి అనేక చర్యలు తీసుకున్నారన్నారు. పంటలకు బోనస్ అని రైతులను బోగస్ చేశారని, రుణమాఫీని బొగ్గుబాయి కార్మికులకు, ఆర్టీసీ ఉద్యోగులకు ఇవ్వడం లేదన్నారు. ఐటీ అని నిబంధనలు పెట్టారని, అలాగే ఆశా వర్కర్లు, ఆంగన్ వాడీలకు కోత పెట్టారన్నారు. కేసీఆర్ వ్యవసాయాన్ని బలోపేతం చేశాడని, తక్షణమే కొండపోచమ్మ సాగర్ నుండి నీళ్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ముసలోల్ల ఫించన్ రావడం లేదని, ప్రభుత్వాన్ని వదిలి పెట్టేది లేదని, కేసీఆర్ త్వరలో రైతుల తరుపున యాత్రకు బయలుదేరుతారన్నారు. కొండారెడ్డిపల్లిలో జర్నలిస్టుల మీద దాడులు, మాజీ ఎమ్మెల్యే యాదగిరి కిషోర్ మీద దాడలు అమానుషమని బీఆర్ఎస్ పాలనలో ఇలాంటి దాడులు ఎన్నడూ జరగలేదని స్పష్టం చేశారు.




# తెలంగాణ స్పోర్ట్స్ కొత్త లోగో ఆవిష్కరణ

**జనపదం, స్పోర్ట్స్ :** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (శాట్) కొత్త లోగోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. 'స్పోర్ట్స్ ఫర్ లైఫ్' అనే నినాదంతో రూపుదిద్దుకున్న శాట్ కొత్త లోగో, డిజైన్ స్ఫూర్తిదాయకంగా ఉందని సీఎం అభినందించారు. కాగా, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ లోగో ఆవిష్కరణలో ముఖ్యమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, ప్రభుత్వ సలహాదారు జితేందర్‌రెడ్డి, శాట్ ఎండీ సోనిబాలాదేవి తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయంలో ఏసీబీ దాడులు..

**జనపదం, సిరిసిల్ల:** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీపార్వతీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు గురువారం ఆకస్మికంగా సోదాలు చేపట్టారు. ఆలయంలోని ప్రధాన విభాగాల్లో కొద్ది రోజులుగా అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారు. ఏసీబీ రేంజ్ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో తూనికలు, కొలతలు, ఆడిట్ శాఖలకు చెందిన అధికారులు వివిధ అంశాలపై సమగ్ర విచారణ చేపట్టారు. పలు విభాగాల్లో తనిఖీలు చేశారు. గో దాం విభాగంతో పాటు లడ్డూ, పులిహోర ప్రసాదాల తయారీలో వినియోగిస్తున్న సరకుల శాంపిళ్లను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి మాట్లాడుతూ.. అవినీతి అక్రమాలు జరుగుతున్నాయనే ఫిర్యాదుల మేరకు ఈ సోదాలు చేశామని తెలిపారు. తనిఖీల నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని చెప్పారు. ఈ సోదాల్లో ఏసీబీ సీఐలు కృష్ణకుమార్, తిరుపతి, ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు

## బీటెక్ విద్యార్థి దారుణ హత్య..

**జనపదం, క్రైం:** రాచకొండ కమిషనరేట్ బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇంజినీరింగ్ విద్యార్థి దారుణహత్యకు గురయ్యాడు. మండి 37 హోటల్‌కు సమీపంలో ఉన్న ఓ పాన్ షాపు దగ్గర విద్యార్థి మోంద్రు ప్రశాంత్ (21) పై ముగ్గురు వ్యక్తులు కత్తులతో దాడి చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు తీవ్ర గాయాలైన ప్రశాంత్‌ను ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. ప్రశాంత్ ఎంవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్నట్టు పోలీసులు తెలిపారు. ఆ దాడి ఘటనలో ముగ్గురు దుండగులు ఉన్నట్లు మహేశ్వరం డీసీపీ సునీతారెడ్డి వివరించారు. ఘటనపై ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. కాగా ఇంజినీరింగ్ విద్యార్థి హత్యకు ప్రేమ వ్యవహారం లేక ఆర్థిక వివాదాల పాత కక్షలే కారణమా అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు.

## 27న వరంగల్, యాదాద్రిలో గవర్నర్ పర్యటన

**జనపదం, హైదరాబాద్ :** రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ నెల 27 నుంచి మూడు రోజులపాటు వరంగల్, యాదాద్రి జిల్లాల్లో పర్యటించనున్నారు. ఆగస్టు 27 న యాదాద్రి ఆలయం దర్శించుకొని అక్కడి నుంచి నేరుగా ములుగు జిల్లాకు వెళ్లి వివిధ రంగాల్లో విశేష ప్రతిభ చూపిన అవార్డు గ్రహీతలతో సమావేశమవుతారు. యునెస్కో గుర్తింపు పొందిన కాకతీయ కళా ఖండం రామప్ప ఆలయాన్ని వీక్షించి లక్నవరంకు వెళ్లనున్నారు. మరుసటి రోజు హన్మకొండలో పేరొందిన కళాకారులు, ప్రముఖులతో సమావేశం కానున్నారు. అనంతరం వరంగల్ ఖిల్లాను, భద్రకాళీ, వేయిస్తంభాల ఆలయాలను సందర్శిస్తారు. మూడో రోజు జనగామ జిల్లాలో కవులు, కళాకారులతో సమావేశమై అక్కడి నుంచి కొలనుపాకను సందర్శిస్తారు. పర్యటనకు నాలుగు జిల్లాల యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేస్తుండగా, పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లకు సన్నద్ధమయ్యారు.

# ఆ ముగ్గురి వల్లే గెలిచాం..

- మూడు స్తంభాలు మద్దతుగా నిలిచాయ్..
- ద్రవిడ్, అగార్కర్, జై షాల పాత్ర మరవలేను..
- జట్టంతా అద్భుతంగా రాణించారు..
- టీ20 ప్రపంచకప్ విజయంపై రోహిత్ శర్మ



**జనపదం, స్పోర్ట్స్:** 17 ఏళ్ల సుదీర్ఘ విరామం అనంతరం టీమిండియా టీ20 ప్రపంచకప్ టైటిల్ సాధించింది. రెండు నెలల క్రితం అమెరికా, వెస్టిండీస్ వేదికగా జరిగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికాను ఓడించి న భారత్.. 11 ఏళ్ల తర్వాత ఐసీసీ ట్రోఫీని ముద్దాడింది. దీంతో 140 కోట్ల మంది భారతీయులను సంతోషంలో నింపింది. ఇక టైటిల్ సాధిం చిన తర్వాత భారత్‌లో టీమిం డియా ఆటగాళ్లు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ముంబై లోని సముద్ర తీరాన జరిగిన ఈ ర్యాలీ.. ఎప్పటికీ గుర్తుండిపోయేలా సాగింది. అయితే తాజాగా జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ.. టీ20 ప్రపంచకప్ టైటిల్ సాధించడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. టైటిల్ సాధించడం వెనక ఆటగాళ్లతో పాటు మరో ముగ్గురు కూడా ఉన్నారని కొనియాడాడు. టీ20 ప్రపంచకప్ 2024లో టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రావిడ్, భారత సెలక్షన్ కమిటీ చైర్మన్ అజిత్ అగార్కర్, బీసీసీ ఐ కార్యదర్శి జై షాలు.. తనకు ఎంతో మద్దతు ఇచ్చారని చెప్పుకొచ్చాడు. అందుకే తన సారథ్యం లో భారత జట్టు టీ20 ప్రపంచకప్ టైటిల్ సాధించిందని వివరించాడు.

### జట్టుకు మూడు స్తంభాలు..

గతంతో పోలిస్తే జట్టులో మార్పు తేవడం అనేది తన కల అన్నారు. గణాంకాలు, ఫలితాల గురించి తాను పెద్దగా ఆలోచించలేదని, కేవలం ఆటగాళ్లు స్వేచ్ఛగా ఆడే వాతావరణాన్నే జట్టులో కల్పించాలని అనుకున్నానని చెప్పారు. ఈ విషయంలో తనకు ఆ ముగ్గురి నుంచి మద్దతు లభించిందని పేర్కొన్నారు. టీమిండియా మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రావిడ్, భారత సెలక్షన్ కమిటీ చైర్మన్ అజిత్ అగార్కర్, బీసీసీఐ కార్యదర్శి జై షాలు తనకు సహకరించారని చెప్పారు. వారి మద్దతు తోనే అనుకున్నది చేయగలిగానని, అదే సమయంలో ఆటగాళ్లు ఏం చేశారనే విషయాన్ని మాత్రం మరవొద్దన్నారు. ప్రతికూల సమయాల్లోనూ వారు అద్భుతంగా పుంజుకున్నారని, క్లిష్ట పరిస్థితుల్లో తమ నైపుణ్యాన్ని బయటకు తీసి జట్టు లక్ష్యం చేరేందుకు శ్రమించారన్నారు.

### గెలుపును ఆస్వాదించాం..

ఐసీసీ ట్రోఫీ కల నెరవేరలేదన్న బాధ ప్రతీరోజు వేధిస్తుండేదని, కానీ టీ20 ప్రపంచకప్ 2024 దాన్ని దూరం చేసిందన్నారు. టైటిల్ గెలవడం మాటల్లో చెప్పలేని సంతోషమన్నారు. ఈ విజయాన్ని తాము ఎంతగానో ఆస్వాదించామన్నారు. టైటిల్‌తో భారత అభిమానుల మధ్య సంబురాలు జరుపుకోవడం జీవితంలో మరిచిపోలేనే అనుభూతి అని చెప్పుకొచ్చారు.



## డైమండ్ లీగ్ పోరులో నీరజ్ చోప్రా

**జనపదం, స్పోర్ట్స్:** భారత స్టార్ జావెలిన్‌త్రోయర్ నీరజ్ చోప్రా.. డైమండ్ లీగ్ పోరుకు సిద్ధమయ్యాడు. ఇటీవలే ముగిసిన పారిస్ ఒలింపిక్స్‌లో రజత పతకంతో మెరిసిన నీరజ్ గురువారం రాత్రి జరిగే డైమండ్ లీగ్‌లో సత్తాచాటడం ద్వారా ఫైనల్ బెర్తు దక్కించుకునేందుకు శ్రమిస్తున్నాడు. గజ్జల్లో గాయంతో పారిస్ విశ్వక్రీడల్లో స్థాయికి తగ్గ ప్రదర్శన కనబర్చలేకపోయిన చోప్రా.. లాసానే డైమండ్ లీగ్‌లో రాణించేందుకు తహతహలాడుతున్నాడు. గాయం నుంచి కొంత తేరుకున్న ఈ యువ అథ్లెట్ ప్రస్తుతం ఏడు పాయింట్లతో నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. పారిస్‌లో పసిడి పతకంతో కొత్త చరిత్ర లిఖించిన పాకిస్థాన్ అథ్లెట్ అర్షద్ నదీమ్..ఈ టోర్నీలో పోటీపడటం లేదు. నదీమ్ మినహా పారిస్‌లో ఆడిన దాదాపు అందరూ ప్లేయర్లు లాసానేలో తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు పట్టుదలతో ఉన్నారు. లాసానే తర్వాత సెప్టెంబర్ 5న జ్యూరిచ్‌లో మరోమారు డైమండ్ లీగ్ పోటీలు జరుగనుండగా, సెప్టెంబర్ 14న బ్రస్సెల్స్‌లో ఫైనల్స్ ఉన్నాయి. టాప్-6లో నిలిచిన అథ్లెట్లు తుదిపోరుకు అర్హత సాధిస్తారు. 2022 లో డైమండ్ లీగ్ విజేతగా నిలిచిన నీరజ్..గతేడాది రెండో స్థానంతో సరిపెట్టుకోగా జాకబ్ వాల్డిచ్ టైటిల్ దక్కించుకున్నాడు.

## నా బయోపిక్‌లో నేను నటిస్తా..



**జనపదం, స్పోర్ట్స్:** క్రికెటర్ల జీవిత కథ ఆధారంగా సినీ ఇం డస్ట్రీలో బయోపిక్‌లు తీసే ట్రెండ్ నడు స్తోంది. ఈ క్రమంలోనే మాజీ కెప్టెన్ ఎమ్ఎస్ ధోనీ, క్రికెట్ దిగ్గజం సచిన్ తెండూల్కర్, మహిళల క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ బయోపిక్‌లు తెరకెక్కి సక్సెస్ అయ్యాయి. తాజాగా మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ బయో పిక్ కూడా రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో టీమ్ఇండియా మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ బయోపిక్ కూడా తీయాలంటూ డిమాండ్లు వినిపిస్తున్నాయి. అయితే తాజాగా జరిగిన సియట్ క్రికెట్ రేటింగ్ అవార్డ్స్‌లో పా ల్గొన్న ద్రవిడ్‌కు తన బయోపిక్ గురించి ఓ ప్రశ్న ఎదురైంది. దీనికి ద్రవిడ్ ఇంట్రెస్టింగ్‌గా రిప్లై ఇచ్చాడు. నా బయోపికల్ లో డబ్బులిస్తే నేనే చేస్తా అని తన స్టైల్‌లో జవాబిచ్చాడు.

## భారత్- బంగ్లా షెడ్యూల్..

**జనపదం, స్పోర్ట్స్:** శ్రీలంకతో వన్డే సిరీస్‌ను అవమానకరంగా ఓడిన టీమ్ ఇండియా ఇప్పుడు బంగ్లాదేశ్‌పై తప్పకుండా గెలవాలని చూస్తోంది. ఈ ఏడాది భారత జట్టు చాలా టెస్టులు, టీ20 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ క్రమంలోనే శ్రీలంక పర్యటన తర్వాత టీమిండియా ఇప్పుడు పొరుగు దేశమైన బంగ్లాదేశ్‌తో టెస్టు, టీ20 సిరీస్‌లు ఆడనుంది. కానీ బంగ్లాదేశ్ లో హింస జరుగుతున్న నేపథ్యంలో ఈ మ్యాచులను ఇండియాలో నిర్వహించనున్నారు. భారత పర్యటనలో బంగ్లాదేశ్ సెప్టెంబర్ 19, 2024 నుంచి అక్టోబర్ 12, 2024 వరకు రెండు టెస్టులు, మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను ఆడనుంది. భారత్ - బంగ్లాదేశ్ జట్ల మధ్య రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భాగంగా చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో సెప్టెంబర్ 19 నుంచి 23 వరకు తొలి మ్యాచ్ జరగనుంది. దీని తర్వాత కాన్పూర్‌లోని గ్రీన్ పార్క్‌లో సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 01 వరకు ఇరు జట్లు తమ రెండో టెస్ట్ మ్యాచ్ ఆడనున్నాయి. భారతదేశం, బంగ్లాదేశ్ మధ్య రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25లో భాగంగా ఉంది.

**భారత్ వర్సెస్ బంగ్లా టెస్ట్ షెడ్యూల్**

**మొదటి టెస్టు:** 19-23 సెప్టెంబర్, ఉదయం 9:30, చెన్నైలో

**రెండవ టెస్ట్:** 27 సెప్టెంబర్ నుంచి అక్టోబర్ 1 వరకు, 9:30 కాన్పూర్

**టీ20 షెడ్యూల్**

**మొదటి టీ20:** అక్టోబర్ 6, రాత్రి 7 గంటలకు, ధర్మశాల

**రెండో టీ20:** అక్టోబర్ 9, రాత్రి 7, ఢిల్లీ

**మూడో టీ20:** అక్టోబర్ 12, రాత్రి 7, హైదరాబాద్

### భారత్-ఇంగ్లాండ్ టెస్టు సిరీస్ షెడ్యూల్

భారత్-ఇంగ్లాండ్ టీమ్స్ మధ్య ఐదు టెస్టుల సిరీస్ షెడ్యూల్‌ను బీసీసీఐ, ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు విడుదల చేసింది. 2025 జూన్ నుంచి ఆగస్ట్ మధ్య ఈ సిరీస్ జరగనుంది. అయితే ఇరు జట్ల మధ్య చివరిసారిగా ఇంగ్లాండ్ వేదికగానే 2021లో ఐదు టెస్టుల సిరీస్ జరిగింది. అయితే దాన్ని 2-2తో సమంగా ఇరు జట్లు పంచుకున్నాయి. మరో టెస్టు అయితే డ్రాగా ముగిసింది. ఇక రానున్న సిరీస్‌తో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ నాలుగో సైకిల్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌కు కూడా టీమ్ఇండి యా కెప్టెన్‌గా రోహిత్ శర్మ బాధ్యతలు చేపట్టనున్నారు.

**షెడ్యూల్ ఇదే..**

**తొలి టెస్ట్ -** జూన్ 20 నుంచి 24, లీడ్స్


**రెండో టెస్ట్ -** జూలై 2 నుంచి 6, బర్మింగ్‌హామ్

**మూడో టెస్ట్ -** జూలై 10 నుంచి 14, లండన్

**నాలుగో టెస్ట్ -** జూలై 23 నుంచి 27, మాంచెస్టర్

**ఐదో టెస్ట్ -** జూలై 31 నుంచి ఆగస్ట్ 4, లండన్

# CINEMA NEWS సినిమా పదం




## కల్కిపై ఫ్యాన్ గుస్సా..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన 'కల్కి 2898 AD' ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేసిన విషయం తెలిసిందే. ఇక ఈ సినిమా గురువా రం ఓటీటీ ప్లాట్‌ఫాంలోకి వచ్చింది. అయితే ఈ సినిమాను ఓటీటీలో చూసిన అభిమానులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. మూవీలో మంచి మంచి సన్నివేశాలను ట్రిమ్ చేయడంపై ఫ్యాన్స్ ఫైర్ అవుతున్నారు. 'కల్కి 2898 AD' మూవీ ఒరిజినల్ వర్షన్ రన్ టైమ్ 3 గంటల 1 నిమిషం. కానీ, ఓటీటీలో దీని రన్ టైమ్ 2 గంటల 55 నిమిషాలుగా ఉంది. అంటే, సినిమాను 6 నిమిషాలు ట్రిమ్ చేశారు. 'కల్కి 2898 AD' సినిమాలోని కొన్ని సీన్స్‌ను ట్రిమ్ చేయడంతో పాటు కొంతమేర మార్పులు కూడా చేశారు.

### మార్పులు ఇవే..

ప్రభాస్ ఎంట్రీ సీన్‌ను ట్రిమ్ చేశారు. ఓ వృద్ధురాలు, విలన్ గ్యాంగ్‌లోని ఓ వ్యక్తి ప్రభాస్‌ని కప్ప అంటూ కామెంట్ చేసే సీన్‌ను కట్ చేశారు. ఇంట్రడక్షన్ ఫైట్‌లో కొంతమేర సీన్‌ను ట్రిమ్ చేశారు. 'టాటక్కర' సాంగ్‌లోని బీచ్ సీన్స్‌ను ట్రిమ్ చేశారు. అంతేగాక, కాంప్లెక్స్ నుంచి ఆయనను బయట కు గెంటేసే సీన్స్ కూడా కట్ చేశా రు. ఇంటర్వెల్ సీన్‌లో దీపిక మంట ల్లో నుంచి నడుచుకుంటూ వస్తున్న సీన్‌లో కొత్త లిరిక్స్ యాడ్ చేశారు. ఇంటర్వెల్ కార్డును పూర్తిగా తొలగించారు. ఇలా సీన్స్‌ను ట్రిమ్ చేయడంతో ఆడియెన్స్ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.




## 24న ప్రీ రిలీజ్


నాచురల్ స్టార్ నాని హీరోగా, దర్శకుడు వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో తెరకెక్కిన మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ సరిపోదా శనివారం ఈ 29 వ తేదీన వరల్డ్ వైడ్ గా థియేటర్లలోకి రానుంది. ''అంటే సుందరానికి'' చిత్రం తర్వాత వీరి కాంబినేషన్ లో వస్తున్న చిత్రం కావడంతో సినిమాపై అందరిలో ఆసక్తి నెలకొంది. ఈ చిత్రాన్ని హీరో నాని బాగా ప్రమోట్ చేస్తున్నారు. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించాలని నిర్ణయించారు. 24 వ తేదీన హైదరాబాద్ కన్వెన్షన్ సెంటర్, నొవోటల్ లో ఈ ఈవెంట్ ను నిర్వహించనున్నారు. ఇదే విషయాన్ని సరికొత్త పోస్టర్ ద్వారా వెల్లడించారు. విలక్షణ నటుడు ఎస్. జే. సూర్య విలన్ పాత్రలో నటిస్తున్నాడు.




## తరుణ్ భాస్కర్ నయా మూవీ


దర్శకుడిగా తరుణ్ భాస్కర్ టాలీవుడ్ యూత్ లో సెపరేట్ మార్క్‌ని సెట్ చేసుకున్నాడు. ఒక్క దర్శకుడు గానే కాకుండా నటుడుగా కూడా పలు చిత్రాల్లో తనదైన మార్క్ ని సెట్ చేయగా ఇప్పుడు తాను నటిస్తున్న లేటెస్ట్ సినిమాపై లేటెస్ట్ అప్డేట్ బయటకి వచ్చింది. తెలుగమ్మాయి ఈషా రెబ్బ హీరోయిన్ గా కొత్త దర్శకుడు ఏ ఆర్ సజీవ తెరకెక్కించిన ఈ చిత్రం షూటింగ్ అయితే పూర్తి చేసుకుంది. మరి ఇంకా టైటిల్ ఖరారు చేసుకోని ఈ చిత్రం డబ్బింగ్ పనుల్లోకి దిగిపోయింది. గురువారం ముహూర్త కార్యక్రమాలతో ఈ చిత్రం డబ్బింగ్ పనులు స్టార్ట్ చేసుకోగా ఈ చిత్రంలో బ్రహ్మాజీ, బ్రహ్మానందం, శివన్నారాయణ, గోపరాజు, విజయ్, సురభి, ప్రభావతి తదితరులు నటించారు.

## 400 కోట్లు టచ్ చేసిన స్త్రీ-2



బాలీవుడ్ సినిమా నుంచి రిలీజ్ కి వచ్చిన లేటెస్ట్ సినిమా "స్త్రీ 2". స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్, రాజ్ కుమార్ రావు తదితర నటీనటులతో దర్శకుడు అమర్ కౌశిక్ తెరకెక్కించిన ఈ హారర్ కామెడీ థ్రిల్లర్ ఊహించని ఓపెనింగ్స్ అందుకొని రికార్డులు కొల్లగొడుతుంది. మూవీ మొదటి వారం రన్ ని వరల్డ్ వైడ్ గా కంప్లీట్ చేసుకొని ఏకంగా 400 కోట్ల మార్క్ ని క్రాస్ చేసేసి సెన్సేషనల్ రికార్డు సెట్ చేసింది. ఇండియన్ సినిమా దగ్గర ఏ హీరోయిన్ కి కూడా లేని రికార్డు ఇప్పు డు శ్రద్ధ కపూర్ కి సొంతం కాగా మొదటి వా రంలోనే హైయెస్ట్ వసూళ్లు అందుకు న్న సినిమా ల్లో ఒకటిగా నిలిచింది. అయితే మేకర్స్ అఫీషియ ల్ గా ఇచ్చిన నంబర్స్ ప్రకారం ఈ చిత్రం 401 కోట్ల గ్రాస్ ని అందుకుంది. ఇందు లో ఓవర్సీస్ నుంచి 59 కోట్ల వసూళ్లు అందుకో గా ఇండియా మొత్తంగా 342 కోట్ల గ్రాస్ ని కలెక్ట్ చేసింది.

## డెమోంటే కాలనీ-3



కోలీవుడ్ నుంచి హార్రర్ జోనర్‌లో రాబోతున్న సీక్వెల్ ప్రాజెక్ట్ 'డెమోంటే కాలనీ 2'. 2015లో విడుదలై బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది డెమోంటే కాలనీకి కొనసాగింపుగా వస్తున్న చిత్రానికి ఆర్ అజయ్ జ్ఞానముత్తు దర్శకత్వం వహించాడు. అరుల్ నిధి లీడ్ రోల్‌లో నటించగా.. ప్రియా భవానీ శంకర్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ మూవీ ఆగస్టు 23న థియేటర్లలో సందడి చేయనుంది. డెమోంటే కాలనీ 2ను తెలుగులో పాపులర్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ విడుదల చేస్తుంది. రిలీజ్ నేపథ్యంలో ఏర్పాటు చేసిన ప్రమోషనల్ ఈవెంట్‌లో ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ చిత్రానికి థర్డ్ ఇన్‌స్టాల్‌మెంట్ డెమోంటే కాలనీ 3 కూడా వచ్చేస్తుందని ప్రకటించారు. అంతేకాదు మూడో పార్ట్ 2026లో విడుదల కానుందని తెలియజేశారు. సీక్వెల్ విడుదలకు ముందే మూడో పార్ట్‌ను కూడా ప్రకటించేసి అంచనాలు మరింత పెంచేస్తున్నారు. సీక్వెల్‌లో అరుణ్‌పాండియన్, ముత్తుకుమార్, మీనాక్షి గోవిందరాజన్, అర్చన రవిచంద్రన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే లాంచ్ చేసిన ఫస్ట్ లుక్‌తోపాటు టీజర్ కు మంచి స్పందన వస్తోంది.



## సోయగాల విందు..

బాలీవుడ్ టాప్ హీరోయిన్లలో దిశా పటానీ ఒకరు. మోడల్‌గా రాణించిన దిశా పటానీ ఆ తర్వాత హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. దిశా పటానీ బాలీవుడ్ సినిమాలతో పాటు, తెలుగులో కూడా నటించింది. ఈ అందాల చిన్నది ఎక్కడ నటించినా.. తనకంటూ సపరేటు క్రేజ్‌ను క్రియేట్ చేసుకుంటుంది. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన లోఫర్ సినిమాలో మెరిసిన ఈ భామ.. ఇటీవల వచ్చిన పాన్ ఇండియా మూవీ కల్కి పాత్రలో దిశా పటానీ కీలక పాత్రలో కనిపించింది. కల్కి సూపర్ హిట్ కావడంతో దిశా పటానీ పేరు బాలీవుడ్‌లో మార్మోగిపోతుంది. ఇక సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే దిశా పటానీ, తన లేటెస్ట్ ఫొటోలతో ఎప్పటికప్పుడు అభిమానులకు సోకుల విందు ఇస్తుంది. అందాల ఆరబోతకు దిశా పటానీ పెట్టింది పేరు. చీర కట్టిన, స్కార్ట్ వేసిన ఫ్యాన్స్ కోసం అందాలు ఆరబోయడం కామన్.